www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -99 మంగళవారం 8 జులై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో

# తూకం వేయలేం

• ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



**హైదరాబాద్ జులై7 ప్రజావినికిడి :** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద

మిగతావి 2లో

## ట్రంప్ హెచ్చరిక..

- బ్రిక్స్ దేశాల పై 10శాతం

## అదనపు సుంకం



**హైదరాబాద్ జులై7 ప్రజావినికిడి :** భారత్, చైనా, రష్యా, బ్రెజిల్ ఇతర దేశాలతో కూడిన బ్రిక్స్ వేదికపై అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేకతను ప్రదర్శించింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటున్నాం, ఇక బ్రిక్స్ అనుకూల దేశాలన్నింటిపైనా 10 శాతం అదనపు సుంకాలు విధిస్తామని

మిగతావి 2లో





## ప్రతి ఒక్కరూ

# రెండు మొక్కలు నాటాలి

●వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం ●వనమహోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ జులై7 ప్రజావినికిడి :** ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుం టుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి..

మిగతావి 2లో



## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

పేర్లను ప్రకటించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్ జులై7 ప్రజావినికిడి :** సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నియ మించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి విధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో

మిగతావి 2లో

## ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంత్

●కేంద్రమంత్రి మన్సూఖ్‌తో భేటీ

●క్రీడా యూనివర్సిటీ తదితర అంశాలపై చర్చ



**హైదరాబాదజులై7 ప్రజావినికిడి :** ఢిల్లీ పర్య టనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ-, ఖేలో ఇండియాపై చర్చించి నట్లు- సమాచారం. తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మం త్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నా మనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియ ంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు- చేస్తున్న ట్లు- కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్య మంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే

మిగతావి 2లో

## కెసిఆర్... తెలంగాణ

# జాగీరా..?

☛ఎందుకీ అహంకారం అంటే బండి ప్రశ్న

☛మీడియాపై దాడి చేస్తే సహించమని హెచ్చరిక



**హైదరాబాద్ జులై7 ప్రజావినికిడి :** తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటు ంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమ వారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని.. అన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు.

మిగతావి 2లో

## అబద్ధాలతో సిఎం కాలక్షేపం

☛ఆరు గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం

☛ఇటువంటి సిఎంను గతంలో ఎప్పుడూ చూడలే

☛బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్






**హైదరాబాద్ జులై7 ప్రజావినికిడి :** సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.గతంలో

మిగతావి 2లో

## పేదల సంక్షేమం లక్ష్యంగా

# పథకాలు

- పదేళ్లలో పేదలను విస్మరించిన కెసిఆర్
- సొంత ప్రయోజనాలు కాపాడుకున్న నేత
- జుక్కల్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి



**నిజామాబాద్,జూలై7:** తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

మిగతావి 2లో

# భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం

(మొదటి పేజీ తరువాయి)

మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. **పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన బ్రిక్స్..** బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి.'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్థావించలేదు.

# ట్రంప్ హెచ్చరిక..

(మొదటి పేజీ తరువాయి)

ట్రంప్ హెచ్చరించారు. అమెరికా వ్యతిరేకతను ప్రదర్శించే ఏ దేశంతో కలిసి తిరిగే ఏ దేశం అయినా అమెరికా వ్యతిరేక దేశంగానే భావించి తాము తగు కఠిన చర్యలు తీసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. తమ ట్రూత్ సోషల్ మీడియా ద్వారా ట్రంప్ స్పందించారు.బ్రిక్స్ సంయుక్త తీర్మానం వెలువడిన తక్షణమే ట్రంప్ తీవ్రస్థాయి స్పందన వెలుగులోకి వచ్చింది. బ్రిక్స్‌లో భారతదేశం కూడా ఉండటం, బ్రెజిల్‌లో జరిగిన సదస్సులో ప్రధాని మోడీ ఆలోచనలకు అనుగుణంగానే సంయుక్త తీర్మానం వెలువడటం, అమెరికా సుంకాల జోరును ఇందులో తప్పుపట్టడం జరిగింది. ఈ దశలో అదనపు పది శాతం టారీఫ్‌ల జాబితాలో భారతదేశం కూడా ఉంటుందా? త్వరలో కుదిరే భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం భవిత ఏమిటనేది ఇప్పుడు కీలకం అయింది.

## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను టీ-పీసీసీ చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా వంశీచంద్ రెడ్డి - ఖమ్మం, సంపత్ కుమార్ - నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ - వరంగల్,పొన్నం ప్రభాకర్ - మెదక్, జగ్గారెడ్డి - హైదరాబాద్, కుసుమ కుమార్ - మహబూబ్‌నగర్, అనీల్ యాదవ్ - ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ - కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ - నిజామాబాద్‌కు నియమితులయ్యారు.

# నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే

- గత పదేళ్లలో అవినీతితో దోచుకున్నారు
- మంత్రి వాకిటి శ్రీహరి అసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్ జులై7 ప్రజావినికిడి :** తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి ఆశ్చర్యర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?అని అన్నారు. ఈ శాఖల్లో ఎంతగా అవినీతి జరిగిందో ప్రజలకు తెలియంది కాదు. ఇప్పుడీ శాఖలను సంస్కరించాలా లేక..అభివృద్ది చేయాలా అన్నది కూడా సమస్యగానే ఉందన్నారు. అయితే ఇవి సంస్కరించుకుంటూనే ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. ఆయన ఈ వ్యాఖ్యలుచేస్తున్నప్పుడు మంత్రి పొన్నం కూడా వేదికపైనే ఉన్నారు. అంతకు ముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు- చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటు-కు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు- చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు- ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చు కుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు-ందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

# కెసిఆర్... తెలంగాణ జాగీరా..?

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీ-ఆర్ ఓర్వలేక పోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ- న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.

# అబద్ధాలతో సిఎం కాలక్షేపం

(మొదటి పేజీ తరువాయి)

చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు- గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు-న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ-ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు- తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్దిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు- ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు- ఫిరాయించాడు. రూ. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ. 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టు-కుంటు-న్నాడు.. కెసిఆర్ బిచ్చమేసినట్టు- ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడని.. నేను అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.. అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానని మాటతప్పిండు.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు- గెలుస్తామని చెప్పుకుంటున్నాడు.. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?.. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు- మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?అన్నారు. కెసిఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?.. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డ్యాన్సులు కూడా చేశాడు. మేము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదు. ప్రతిపక్షాల మీద అడ్డమైన కేసులు పెట్టలేదు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టియ్యలేదు.. నర్సింగ్ అనే బీఆర్ఎస్ కార్యకర్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే పోలీసులు అక్రమంగా తీసుకెళ్లి తీవ్రంగా హింసించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా ?కేసులు పెట్టు-డు, రోకలిబండ ఎక్కించుడు, ఇష్టం వచ్చినట్టు- కొట్టు-డు, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా ముఖ్యమంత్రిని పొగడమే పనిగా పెట్టు-కోవాలా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడు ముఖ్యమంత్రిని కచ్చితంగా ప్రజలే పొగుడుతారు.. తెలంగాణ మీద కక్ష చూపించకుండా, ప్రతిరోజు తెలంగాణ జాతిని అవమానించకుండా, కేసీఆర్ గారి కంటే తెలంగాణకు ఎక్కువ మంచి చేస్తే తప్పకుండా రేవంత్ రెడ్డి గురించి నాలుగు మంచి మాటలు ప్రజలు చెబుతారు.. లేకుంటే బరాబర్ రేవంత్ రెడ్డిని నిలదీస్తారు. తెలంగాణ రక్తంలోనే తిరుగుబాటు- స్వభావం ఉంటు-ంది. మూడున్నర సంవత్సరాలు ఇంకా అధికారంలో ఉండే పార్టీని ఛీ కొట్టి ప్రతిపక్ష పార్టీలోకి రావడం అంటే మామూలు విషయం కాదు.పూర్వ మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న అందరికి హృదయపూర్వక స్వాగతం.. పూర్వ మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలు, అన్ని పార్లమెంట్ స్థానాలు, మూడు జిల్లా పరిషత్ లను బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందన్న విశ్వాసం నాకు ఉంది.. బీఆర్ఎస్ కార్యకర్తలకు నేను, హరీష్ రావు గారు అండగా ఉంటాం.. హరీష్ రావు గారి నాయకత్వంలో తిరిగి జిల్లాలో బీఆర్ఎస్ జెండా సగర్వంగా ఎగురుతుంది. మళ్లీ కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టే వరకు మనమందరం కష్టపడదామని' కేటీ-ఆర్ తెలిపారు.

# పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కింలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. వివిధ స్కామ్‌లు చేసి ప్రజలను, తెలంగాణను దగా చేశారని అన్నారు.

# ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)



2002- 2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్ర మంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు- తెలుస్తోంది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికా రులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు- తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు- సమాచారం.

# ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం

- అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర



**హైదరాబాద్ జులై7 ప్రజావినికిడి :** తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్‌తో పాటు- వరంగల్ సూపర్ స్పెషాలిటీ- హాస్పిటల్‌కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టు-కొని కొత్త -టె-క్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. పేషెంట్లు- అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో, వారి అవసరాలకు తగ్గట్లు-గా ఫర్నీచర్, మెడికల్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న తరుణంలో, పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, మెడిసిన్ నిల్వలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులకు స్పష్టంగా చెప్పారు. కనీసం మూడు నెలలకు సరిపడా మందులు సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో నిల్వ ఉండేలా చూడాలని టీ-జీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు.ప్రతి పీహెచ్‌సీలో పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి, 24 గంటల్లోగా రిపోర్టులు అందించే విధంగా -టె-స్టింగ్ వ్యవస్థను బలో పేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఒక్కో పరీక్ష కోసం పేషెంట్లు- బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. డయాగ్నస్టిక్స్ హబ్‌లలో అన్నిరకాల -టె-స్టులు, స్కాన్ల సౌకర్యం అందుబాటులో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మెడికల్ కాలేజీలో సీటీ- స్కాన్ యంత్రాలు ఇప్పటికే అందు బాటు-లోకి తీసుకురాగలిగామని, ఇప్పుడు ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటు- కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. వీటి కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ పక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు- చేశామని, వాటికి శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని మంత్రి వెల్లడించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
మంగళవారం 8 జులై 2025

# నాగోల్ డివిజన్ లో బోనాల పండుగ తేదీలను ఖరారు..



**ప్రజావినికిడి,(నాగోల్):** సోమవారంరోజు నాగోల్ లో రామాలయం,పోచమ్మ దేవాలయం,మహంకాళి దేవాలయం చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ యోగ్గె మల్లేశం,నవచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో బోనాల జాతర కి సమావేశం నిర్వహించడం జరిగింది.అలాగే ఈనెల అనగా జూలై 24వ తేదీన కాటమయ్య బోనాలు అదేవిధంగా జూలై 27న బోనాల పండుగ తేదీలను ఖరారు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు నాగోల్ గ్రామ ప్రజలు మరియు వివిధ కుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# టిఎల్ఎఫ్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు..





**ప్రజావినికిడి,(నాగోల్):**సోమవారంరోజు హయత్‌నగర్ సర్కిల్-03 నాగోల్ డివిజన్ లోని జైపూరి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన టిఎల్ఎఫ్ ప్రత్యేక సమావేశంలో ఇందిరా మహిళా వారోత్సవాలు,వడ్డి లేని రుణాలు,కొత్త గ్రూప్ ఫార్మేషన్,ర్యాపిడో ప్రోగ్రాం,టైలరింగ్ స్టిచింగ్ యూనిట్లు,ఇమ్స్ గ్రూప్ అదేవిధంగా ఇండివిడ్యువల్ లోన్‌ల ఐఇసి ఎస్ఐసి కార్యక్రమాల గురించి వివరించారు.సి ఓ ఎస్,టి ఎల్ ఎఫ్%ఐ%ఎస్ ఎల్ఎఫ్ఓబి సభ్యులు ఆర్ పి ఎస్ అలాగే ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ వారితో పాటు డిపిఓ బలరాం,యు జి డి సెక్షన్ ఇంచార్జ్ మమత బిజెపి నాయకులు రావుల శ్రీనివాస్, మైనం రాజేష్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# సురమాంబిక అమ్మవారికి వెండి పట్టీలు, వెండి కళ్ళు సమర్పించిన కార్పొరేటర్ పవన్





**ప్రజావినికిడి,(కొత్తపేట):**
కొత్తపేట్ డివిజన్ సత్య నగర్ లోని శ్రీ కంఠమహేశ్వర ఆలయంలోని సురమాంబిక అమ్మవారికి వెండి పట్టీలు,వెండి కళ్ళు సమర్పించి ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్న కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రాహుల్ గౌడ్,రమేష్ గౌడ్,విజయ్ గౌడ్,కాట విజయ గౌడ్, స్వర్ణ,పింకీ,బిజెపి నాయకులు డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్,వగ్గుల సత్యనారాయణ,గట్టు మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సబితమ్మ రాకతో పెద్దమ్మ తండా రోడ్డుకు మోక్షం

**రూ.కోటి రూపాయలతో కస్తూర్బా హాస్టల్ నుంచి పెద్దమ్మ తండా వరకు సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సబితమ్మ**

**ఎమ్మెల్యే సబితమ్మను సన్మానించిన మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్**



**ప్రజావినికిడి,(కొత్తూరు):**కొత్తూరు మున్సిపాలిటీలో టియుఎఫ్ఐడిసి నిధుల నుండి రూ. 1కోటి రూపాయలతో కస్తూర్బా హాస్టల్ నుండి పెద్దమ్మ తండా వరకు సిసి రోడ్ పనులను స్థానిక నాయకులతో కలిసి మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్ర రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితమ్మ మాట్లాడుతూ,అభివృద్ధి పనులు సకాలంలో పూర్తీ చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ,ఈ రోడ్డు వల్ల తమ కొత్తూరు మున్సిపాలిటీకి కూడా ఉపయోగం ఉంటుందన్నారు.రోడ్డు నిర్మాణానికి కృషిచేసిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట్ డివిజన్ లో ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు..






**ప్రజావినికిడి,(కొత్తపేట):** ఎస్సీ వర్గీకరణ సాధకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ జన్మదినం పురస్కరించుకొని ఎల్బీనగర్ ఎంఆర్పిఎస్ నాయకుడు కొమ్ము రాజశేఖర్ ఆధ్వర్యంలో కొత్తపేట్ డివిజన్ లోని తెలంగాణ పార్కు వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కొత్తపేట్ డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్అనంతరం ఎమ్మార్పీఎస్ కార్యకర్తల మధ్య కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్ పవన్ కుమార్ ఆయన ఈ సందర్భంగామాట్లాడుతూ, 30 సంవత్సరాలుగా మాదిగ జాతికి నిర్విరామంగా పోరాటం చేసి,ఎస్సీ వర్గీకరణ సాధించినటువంటి మహనీయుడు మందకృష్ణ మాదిగ అతన్ని గౌరవిస్తూ నరేంద్ర మోడీ నాయకత్వంలో అత్యున్నత పురస్కారం పద్మశ్రీ రావడం చాలా సంతోషకరం.అతని స్ఫూర్తిగా తీసుకొని ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నటువంటి ఎమ్మార్పీఎస్ నాయకులను కార్పొరేటర్ అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్,వగ్గుల సత్యనారాయణ,గట్టు మహేష్ కుమార్,ఎమ్మార్పీఎస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి..

## రెవెన్యూ,అటవీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి..

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు.డాక్టర్ బి. ఆర్,అంబేద్కర్ సచివాలయంలో సోమవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై మంత్రి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి కె.జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె.



జయవీర్ రెడ్డి, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి,అదనపు చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ,చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు.
నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములుఅటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఇదేనా మీ రైతు మేలు..?

**కొత్తపేటలో కరెంట్ సిబ్బంది నిర్లక్ష్యం**

**ఆరు నెలల పంట ఆగం జేసిండ్రు**

**మొలకలు రాక పంట నష్టం**

**కరెంటు సరఫరా తీరుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతు అశ్రఫ్**

**పత్తా లేని కరెంట్ అధికారులపై రైతుల ఆగ్రహం**

**ప్రజా వినికిడి,(కేశంపేట్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం కొత్తపేటలో కరెంటు అధికారీ సిబ్బందిల నిర్లక్ష్యంతో తన వరి పంటకు సంబంధించిన మొలకలు నాశనమయ్యాయని
బాధిత రైతు అశ్రఫ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.



సోమవారం ఉదయం 9 గంటల నుండి కరెంటు లేక తన మొలకలు రాలేదని నీళ్లు సరైన సమయానికి అందక ఆరు నెలల పంట ఇప్పుడే ఆగమయిందని ఇక తాను ఏం చేయాలని రైతు అశ్రఫ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు.సాంకేతిక కారణాలతో మరమ్మత్తులు చేయని స్థానిక లైన్మెన్ తదితర సిబ్బంది జాబుదారితనం లేకుండా నిర్లక్ష్యం చేయడంతో సదరు రైతుకు చెందిన పంటకు కరెంటు రాక నీళ్లు లేక ఇబ్బందుల పాలయ్యాడు. ప్రస్తుతం మొలకలు నీళ్లు లేక మొలక రాలేదని ఆరోపించారు. సంబంధిత అధికారులకు లైన్మెన్ సిబ్బందిలకు చెప్పిన సాంకేతిక సమస్యను పరిష్కారం చేయలేదని రైతు అశ్రఫ్ ఆరోపించారు. ప్రభుత్వం రైతుకు మేలు చేస్తున్న అధికారులు మాత్రం సరిగ్గా స్పందన లేక నష్టం జరుగుతుందని ఇలాంటి అధికారులపై సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అశోక్ డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతు అశ్రఫ్ కరెంట్ కార్యాలయానికి వెళ్లి నిరసన ప్రదర్శన చేశాడు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సన్మానించిన

## శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్.. జల్పల్లి నరేందర్..



**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జులై 07,**రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీలో వనమహోత్సవం కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి బొకే అందించిన శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్,జల్పల్లి నరేందర్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు డప్పు నవీన్ సంజయ్ యాదవ్,ధనుంజయ్, ఇస్మాయిల్,గణేష్ నాయక్ రమేష్,అశోక్ అంజన్న రాముల నాయక్,రవి నాయక్, రఘు,కృష్ణ,నరసింహ ముదిరాజ్,దేవేందర్ కుమార్,సంజు జగదీష్,శ్రీనాథ్, ప్రభు,శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మండల కమిటీ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేపు సీపీఐ వంద ఏండ్ల వేడుకలు



**ప్రజా వినికిడి,(అంబర్ పేట్):**
సిపిఐ పార్టీ పుట్టి 100 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా సిపిఐ మహాసభలను నిర్వహిస్తున్నట్టు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈటి నరసింహ తెలిపారు. హైదరాబాద్ అంబర్పేటలో నాల్గవ మహాసభను సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈటి నరసింహ విచ్చేసి మాట్లాడుతూ మోడీ నాలుగు నల్ల చట్టాలను తెచ్చి రైతు, కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు.దేశ సంపదను అంతా అదాని,అంబానీలకు దోచి పెడుతున్నారని ధ్వజమెత్తారు.మోడీ 11 ఏళ్ల పరిపాలనలో సామాన్య ప్రజలకు ఏం చేశారని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు ఈ నెల 9వ తేదీన సిపిఐ పార్టీ 100 ఏండ్ల వేడుకలు జరుపుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అంబర్పేట నియోజక వర్గం సిపిఐ పార్టీ కార్యదర్శిగా బందరు వెంకటేషంను నియమించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి ఛాయదేవి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా.. హరీశ్‌రావు సమాధానం చెప్పు

## నిప్పులు చెరిగిన ఎంపీ డీకే అరుణ..

**ప్రజా వినికిడి,(మహబూబ్ నగర్):** కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బీజేపీ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు.ఇవాళ ఆమె మీడియాతోమాట్లాడుతూ, యూరియాపై రాష్ట్ర ప్రభుత్వం కృత్రిమ కొరత సృష్టిసోందని ఆరోపించారు.వారి చేతగానితనాన్ని కేంద్ర ప్రభుత్వం నెట్టివేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి 9.5 టన్నుల యూరియా అవసరం ఉంటే..12.02 లక్షల టన్నుల యూరియాను కేంద్రం ఇప్పటికే పంపిందని తెలిపారు. ఇంకా 3 లక్షల టన్నుల అదనపు యూరియా ఉన్నా.. ప్రభుత్వం ఇలా కృత్రిమ కొరత సృష్టించడం దేనికి సంకేతమని ధ్వజమెత్తారు. రైతులకు



పంచుతున్నారా..లేక బ్లాక్ మార్కెట్లకు తరలిస్తున్నారా అని ప్రశ్నించారు.కనీస ముందుచూపు లేకుండా రాష్ట్రానికి ఎంత యూరియా కావాలో కేంద్రానికి ప్రతిపాదనలు పంపకుండా తాత్సారం చేశారని ఇది..సర్కార్ నిర్లక్ష్యం కాదా అని డీకే అరుణ ఆక్షేపించారు.

**రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఎలా పూర్తైంది..**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాయని డీకే అరుణ ఫైర్ అయ్యారు. గతంలో చేసిన పొరపాట్లను బీఆర్ఎస్ పార్టీ సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తుంటే.. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిలపుదల క్రెడిట్‌ను కొట్టేసేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష భేటీలో బీజేపీ ఎంపీలం పాల్గొని బనచచర్ల ప్రాజెక్ట్‌కు తాము వ్యతిరేకమనే క్లియర్ స్టాండ్ తీసుకుందని అన్నారు.నిత్యం బనచచర్ల ఇష్యూపై మాట్లాడుతున్న హరీశ్ రావు పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో మీరు సహకరించకపోతే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఎలా పూర్తి అయ్యాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీతో పాటు భారత ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తోందని డీకే అరుణ అన్నారు.

# అక్షరం నేర్పండి.. అద్భుతాలు ఆవిష్కరించండి..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**అక్షర నక్షత్రాలకు అభివృద్ధి బహుమతి..**

**కొందుర్గు కస్తూర్బా పాఠశాల అభివృద్ధికి విరాళాల వెల్లువ..**

**రూ.2.30 కోట్లతో ప్రగతి తలుపు తట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**ప్రతిభ కనబరిచిన పదిమంది విద్యార్థులకు రూ.50 వేల నగదు ప్రోత్సాహక బహుమతి..**

**ఆయనను అనుసరిస్తూ భారీగా ముందుకు వచ్చిన దాతలు..**

**రూ.10 లక్షలకు పైగా కస్తూర్బా పాఠశాల అభివృద్ధికి వెల్లువెత్తిన విరాళాలు..**

**దాతలకు ఎమ్మెల్యే శంకర్ అభినందనలు..**



**ప్రజా వినికిడి,(షాద్ నగర్):** అక్షర అక్షర కిరణాలే దేశ ప్రగతికి ఆభరణాలు.. ఆ ఆభరణాలను ఆవిష్కరించి అరుణ కాంతులను నింపే అందమైన నక్షత్రాలు విద్యార్థులు..అలాంటి విద్యార్థులకు వారధిగా..వారి చదువుల బండిని ముందుకు నడిపే సారధిగా సంకల్ప సిద్ధితో ముందుకు సాగుతున్న షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ఈ దిశగా మరో అడుగు ముందుకు వేశారు.షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలంలోని కేజీబీవీ పాఠశాల లో అదనపు తరగతి గదులు,ఒక ల్యాబ్ భవనాలను రూ.2.30 కోట్లతో ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు.విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ఆయన ఈ ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. అంతేకాకుండా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన ఇక్కడి కళాశాల విద్యార్థులు, అదేవిధంగా కళాశాల టాపర్లు,ఇక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున మొత్తం 50 వేల రూపాయలను తన సొంత ఖర్చులతో నగదు ప్రోత్సాహకాలను ఆయన అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రహరీ నిర్మాణం,సీసీ రోడ్డు లేక ఎదురవుతున్న ఇబ్బందులను ఉపాధ్యాయులు వివరించడంతో దానిని కూడా ఆయన మంజూరు చేయడం విశేషం.అదేవిధంగా పాఠశాల అభివృద్ధి కోసం స్థానిక కాంగ్రెస్ నేతలు పెద్ద మనసుతో ఎమ్మెల్యే పిలుపుతో ముందుకు వచ్చి దాదాపు పది లక్షల రూపాయలకు పైగా విరాళాలను ప్రకటించడం విశేషం.

**దాతలు ముందుకు.. చదువును గెలిపించేందుకు..**

తమ నేత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న అక్షర యజ్ఞంలో మేము సైతం అంటూ నేతలు దాతలుగా మారి భారీ విరాళంతో ముందుకు వచ్చారు.నేతలు గోపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి కలిసి పాఠశాల అభివృద్ధి కోసం రూ.5 లక్షలు విరాళాన్ని ప్రకటించగా, ఇక్కడ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను కలవడానికి వచ్చినప్పుడు కనీస షెల్టర్ కూడా లేదని గుర్తించిన మరో నాయకుడు కేకే కృష్ణ షెల్టర్ నిర్మాణానికి ముందుకు వచ్చారు. ఇక మాజీ ఎంపీటీసీ మంజుల,మల్లేష్ గౌడ్ పాఠశాల అవసరాలకు లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించి అక్కడే ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కు అందజేశారు.గిరిజన నేత మంగు లాల్ నాయక్,సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి సైతం వేరువేరుగా లక్ష రూపాయల చొప్పున ప్రకటించడం విశేషం. ఒక మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి వాష్ రూమ్ షెడ్ నిర్మాణానికి హామీ ఇవ్వగా,రాయి కంటి కృష్ణారెడ్డి బ్యాటరీ, ఇన్వెటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మరో నాయకుడు వీరేష్ గ్రంథాలయానికి రాక్స్ ఇచ్చేందుకు ముందుకు రాగా, ఇంకో నేత మహిపాల్ రెడ్డి 20,000 రూపాయలు విరాళంగా ప్రకటించారు. ఇలా దాతలు అందరూ ఒక్కసారిగా ముందుకు వచ్చి పాఠశాల ప్రగతికి వన్నె తేవడంతో విద్యార్థుల ఆనందానికి అంతులేదు.

**అక్షరంతోనే గెలుపు..మలుపు: ఎమ్మెల్యే**

అక్షరంతోనే జీవితం మలుపు తిరుగుతుందని.. అక్షరమే గెలుపు వైపు నడిపిస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో విద్య కోసం తాను ఎంతో శ్రమించానని, అటువంటి పరిస్థితి ఇప్పటి విద్యార్థులకు రాకూడదన్న ఉద్దేశంతోనే నియోజకవర్గంలో ప్రధానంగా విద్యను అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకున్నానని వివరించారు. ఎంతోమంది విద్యార్థులు మేధస్సు ఉన్నప్పటికీ సరైన చదువులకు నోచుకోక ఆవేదనకు





గురైన సందర్భాలు, భవిష్యత్తును కోల్పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు. విద్యతోనే ఏ ప్రాంతానికైనా మంచి పేరు వస్తుందని అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగానే ఇదే కొందరుకు మండల కేంద్రంలో ఏకీకృత పాఠశాల పట్టు పట్టి సాధించడం జరిగిందన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనికి శంకుస్థాపన చేసిన సంగతి గుర్తు చేశారు.ఇలాంటి ఇబ్బందులు అయినా తాను అండగా ఉంటానని, విద్యార్థులు చక్కగా చదువుకొని తమ భవిష్యత్తును తీర్చుదిద్దుకోవాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను తీర్చిదిద్దే విషయంలో రాజీ లేకుండా పని చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ స్లేట్స్ వాటర్ బాటిల్ పంపిణీ



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గ పరిధిలోని జిల్లెడ్ చౌదరిగూడెం మండలం వీరన్నపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్,స్లేట్స్,వాటర్ బాటిల్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్‌ఆర్సిసిబి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్, జనరల్ సెక్రటరీ గడ్డమీది శ్రీహరి, పాఠశాల హెడ్ మాస్టర్ వీరేష్ లీగల్ అడ్వైజర్ ఏ నర్సింగ్,ప్రోగ్రాం ఆర్గనైజర్ చిర్ర సందీప్ , పాఠశాల చైర్మన్ సంతోష,మాజీ సర్పంచ్ సలీం, లక్కాకుల బద్రయ్య,లక్కాకుల ప్రవీణ్ పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు తదితరలు పాల్గొన్నారు.

## ఘనంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు..





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి,కొలన్ వీరేందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు,బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు,మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఐఎన్టియుసి,ఎన్ఎస్ యుఐ నాయకులు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పలు పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది.

## దేవతామూర్తుల సన్నిధిలో అన్న ప్రసాదవితరణ14వ వారం

**అన్న ప్రసాద వితరణ దాత అక్షయ వెజిటబుల్స్ బొబ్బిలి రమేశ్, చెన్నరపు చంద్రుడు**



**ప్రజా వినికిడి,(షాద్ నగర్):** నేటి అన్న ప్రసాద వితరణ దాత అక్షయ వెజిటబుల్స్ బొబ్బిలి రమేశ్, మరియు చెన్నరపు చంద్రుడు.పట్టణంలోని శ్రీ శివ మారుతి అయ్యప్ప గీతా అయ్యప్ప మందిరంలో కల్పవృక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా నేడు దాత అక్షయ వెజిటేబుల్స్ బొబ్బిలి రమేశ్ మరియు చెన్నారపు చంద్రుడు ద్వారా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం దేవతామూర్తుల సన్నిధిలో జరగనుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం ఎంతో గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు.ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహకులు నాగిళ్ల కుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సంబంధించి పుట్టినరోజు కార్యక్రమాలు,ఇతర వేడుకల సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేయాలనుకునే దాతలు ఆలయ నిర్వాహకులను సంప్రదించవచ్చు.ఈ కార్యక్రమానికి శ్రీ శివమారుతీ మందిరం అధ్యక్షులు లష్కర్ ఆంజనేలు,రేటికల్ నందీశ్వర్,దాస కృష్ణయ్య,నాగిళ్ళ ప్రమీల,నాగిళ్ల కిషోర్,నాగిళ్ళ సుభాషిణి,బొబ్బిలి రమేష్,చెన్నారపు చంద్రుడు, మల్లికార్జున్,మోగి శ్రీధర్,అగ్గనూరు నందు,కజ్జం శ్రీనాథ్, పాండు,దేవదాస్, ఆలయ మేనేజర్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ పొలిటికల్ స్టార్ ప్రతాప్ రెడ్డి

**షాద్ నగర్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం..**

**ప్రజా వినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ నియోజకవర్గ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకొని ప్రజాసేవలో తరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.పిలిస్తే పలికే ఆత్మీయ నేస్తంగా నియోజకవర్గ అభివృద్ధికి తనదైన శైలిలో సేవలు అందించిన ప్రతాప్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని నిత్యం సామాజిక సేవలో తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాను.అని ఇబ్రహీం అన్నారు.



## వధువు వేధింపులు తాళలేక వరుడు ఆత్మహత్య

**ప్రజావినికిడి, (ముషిరాబాద్):** వధువు భార్య శారద ఆమె వైపు బంధువులు చేసిన వేధింపులు, అవమానాలు, బెదిరింపులు తాళలేక ఓ నవ వరుడు ఆదివారం హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.దీంతో రాంనగర్‌లోని బహదూర్ నగర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ విషాద సంఘటనకు సంబంధించి మృతుడి తల్లి మంగమ్మ,సోదరి భారతి,బావ మహేష్‌లు తెలిపిన విరాలు ప్రకారం బహదూర్ నగర్‌లో నివాసం ఉంటున్న మంగమ్మ, బాబురావుల కుమారుడు జె.సంతోష్(36)కు రామంతాపూర్‌కు చెందిన శారదతో మే 9వ తేదీన వివాహ్ జరిగింది. సంతోష్ హబ్సీగూడలోని ఐఐసిటీలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు.రాత్రి వేళలో బౌన్సర్‌గా కూడా పని చేసేవాడు. పెళ్లైన తర్వాత ఆరోగ్య సమస్యల వల్ల శారద సంతోష్‌తో సంసార జీవితం గడపడానికి సహకరించడం లేదన్నారు.దీంతో సంతోష్ ఆమెను ప్రశ్నించగా తనకు గైనిక్‌తో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయని చెప్పిందని




అన్నారు.దీంతో తనకు పెళ్లికి ముందు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని చెప్పకుండా మోసం చేసి పెళ్ళి చేశారని భావించిన సంతోష్ ఆమెకు పెళ్లి రద్దు కోసం లీగల్ నోటీసులు పంపించారు.దీంతో భార్య శారద తరపు పంధువులు పెళ్లి జరిగింది కాబట్టి శారద ఆరోగ్య సమస్యలతో పాటు బాగోగులు నువ్వే చూడాలని సంతోష్‌పై వత్తిడి పెంచారు.దీంతో అందుకు ఆయన నిరాకరించడంతో భార్య శారద సంతోష్‌ను పలు విధాలుగా ఇబ్బందులకు గురిచేసింది.ఇదిలా ఉండగా ఆమె వైపు బంధువులు అయిన మేనమామలు,అత్తలు నానా విధాలుగా బెదిరించడం, అవమానించడం వంటి చర్యలకు పాల్పడ్డారని చెప్పారు.మీ కుటుంబ సభ్యలపై కేసులు పెట్టి అందరినీ జైలుకు పంపిస్తామని సంతోష్‌ను బెదిరించడంతో సంతోష్ తన వల్ల కుటుంబ సభ్యులు జైలుకు పోయే ప్రమాదం ఉందని మానసిక వేదనకు గురై ఆదివారం హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు.అతని మృతికి భార్య శారదతో పాటు అత్త మామ,మేన మామలు ఇందిరా,వెంకటేష్, కె.సాయినాథ్, యాదగిరి,మహేశ్వరి, వరలక్ష్మీలు కారణమని ఆరోపించారు.వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని నల్లకుంటు పీఎస్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు.సంతోష్ అంత్యక్రియలు సోమవారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు,బస్తీ వాసుల మధ్య కన్నీటి వీడ్కోలు పలికారు. సంతోష్ మృత దేహం బహదూర్ నగర్‌లోని ఇంటి నుండి ఊరేగింపుగా రాంనగర్ గుండూ మీదుగా అంబర్ నగర్ శ్మశాన వాటికకు తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.

# కొంపల్లి పలుకాలనీ లో నెలకొన్న సమస్యలపై సీఎండి శ్రీదేవి కి వినతి పత్రం..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని కొంపల్లి మున్సిపాలిటీ లో పలు కాలనీలో అభివృద్ధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాలనీలకు కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన కూన శ్రీశైలం గౌడ్ కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ ను తీసుకొని అభివృద్ధి పనులకు 12 కోట్ల రూపాయల ప్రతిపాదనలు సిఎండి శ్రీదేవి ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి సానుకూలంగా సిఎండి స్పందిస్తూ త్వరలోనే ఈ నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కొంపల్లి,దుండిగల్ మున్సిపాలిటీలలో, మరియు నిజాంపేట్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా పనిచేస్తున్నారని వీరిని కట్టడి చేయాలని సిఎండి ని కోరడం జరిగింది. ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు,కాలనీలో వాసులు పాల్గొన్నారు.

# అలుపెరుగని పోరాటయోధుడు మందకృష్ణ మాదిగ

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ - షాద్ నగర్ లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ళ నరసింహ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ**



**ప్రజా వినికిడి,(షాద్ నగర్):** మంద కృష్ణ మాదిగ అలుపెరుగని పోరాట యోధుడని, బహుజన నాయకుడిగా అనేక ఉద్యమాలు చేసి పేదల పక్షాన నిలిచాడనీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినంతోపాటు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలను రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెంటనోళ్ళ నరసింహ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ,మూడు దశాబ్దాల సుదీర్ఘ ఉద్యమాన్ని ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిపి రాజ్యంపై రాజీలేని పోరాటాన్ని నడిపి విజయం తెలవని జాతులకు ఘన విజయాన్ని అందించిన ఉద్యమం అణగారిన వర్గాల గొంతుకగా గెలిచి నిలిచినది ఎమ్మార్పీఎస్ అని కొనియాడారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరసింహ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా రాజులేని పోరాటం చేసి విజయం సాధించడం జరిగిందన్నారు. అవగాహన హక్కుల చైతన్యము లేని ఆత్మనున్యతతో బాధపడే జాతుల్ని ఒకటి చేసి లక్షలాది మందిని కదిలించి పోరాటాల ద్వారానే పాలకుల మెడలు వంచి వర్గీకరణ ఫలాలు జాతికి అందించారని అన్నారు. పాలకుల విస్మరించిన సమస్యలను ప్రతిపక్షాలు పార్టీలు పట్టించుకోని అంశాలను మన జెండాగా వేసుకొని ప్రజల కోసం పోరాటం చేసి అనేక సంక్షేమ పథకాలను సమాజానికి ఎమ్మార్పీఎస్ అందించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి భూషణ్ మాదిగ,గుడెపు ప్రవీణ్ మాదిగ,సురేష్ మాదిగ,లింగం మాదిగ,రాయికల్ వెంకటేశ్,యాదయ్య మాదిగ,దర్శన్ మాదిగ,జంగయ్య మాదిగ,సుదర్శన్ మాదిగ,వెంకటేష్ మాదిగ,సత్యం మాదిగ,దశరథ్ మాదిగ,శివ మాదిగ, ఇటిక్యాల రాజు మాదిగ,మహేందర్ మాదిగ,కృష్ణ మాదిగ శ్రీశైలం మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఏడాదిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత మాది

**రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి.. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**డిసిసిబి బ్యాంక్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.. డీసీసీబీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి..**

**చేగుర్ ప్రాధమిక వ్యవసాయ సంఘం భవన నిర్మాణానికి గోదాంకు భూమి పూజ**





ప్రజా వినికిడి,(షాద్ నగర్): రైతు సంక్షేమమే ధ్యేయంగా ఒక్క ఆర్థిక సంవతంలోనే వ్యవసాయ రంగానికి 21వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గము నందిగామ మండలంలోని చేగుర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవన నిర్మాణానికి, గోదాంలకు ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి భూమి పూజ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర అధికారులు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది వ్యవధిలోనే రాష్ట్రంలో ఉన్న 25 లక్షల రైతులకు 21వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అంతేకాకుండా కేవలం 9 రోజుల వ్యవధిలోనే 9000 కోట్ల రైతు భరోసానిచ్చి రైతాంగానికి తమ ప్రభుత్వం రైతులపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు జంగా నరసింహా యాదవ్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ చేగూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అశోక్, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి నేతలు రఘునాయక్ ఇబ్రహీం కుమారస్వామిగౌడ్, మంకాల శ్రీశైలం తుపాకుల శేఖర్ సీతారాం కేకే కృష్ణ,కొమ్ము కృష్ణ, వెంకటాచారి, దామోదర్ రెడ్డి బక్కన యాదవ్,చంద్ర పాల్ రెడ్డి,చంద్ర శేఖర్,రాజశేఖర్,వేణు గోపాల్, వీరేందర్,పనుల బుచ్చయ్య,శ్రవణ్, పెబ్బే శ్రీశైలం,ఆవుల శివ శంకర్ బుగ్గ సాలయ్య పాలకవర్గ సభ్యులు,రైతులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లి డబల్ బెడ్ రూమ్ వాసులు మొహరం ఏకాదశి పండుగ పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం..

**-పాల్గొన్న హనుమంత్ రెడ్డి..**





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని డబల్ బెడ్ రూమ్స్ 3వ బ్లాక్ నివాసులు మొహరం పండుగ తొలి ఏకాదశి పండుగ సందర్బంగా ఏర్పాటు చేసిన ప్రార్థనలు..అన్నదాన కార్యక్రమంలో భాగంగా నివాసుల ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 1వ బ్లాక్ అధ్యక్షులు బాల బ్రహ్మ చారీ,3వ బ్లాక్ అధ్యక్షులు ప్రవీణ్,ఐ మధ్,అన్వార్, సంతోష్,దుర్గ ప్రసాద్, వెంకట్రావు,డా:రాజు,నంద కుమార్,మల్లేష్, నీలకంఠం,రాజు, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# వి.ఎస్ కేర్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ను ప్రారంభించిన శ్రీరాములు అందెల..





**ప్రజావినికిడి,(బాలాపూర్):** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో డాక్టర్ రామ్ ప్రదీప్ నూతనంగా ఏర్పాటుచేసిన వి.ఎస్ కేర్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగాశ్రీరాములు మాట్లాడుతూ, నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరుప్రఖ్యాతులుపొందాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి,మాజీ కార్పొరేటర్లు ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, బీమ్ రాజ్, విజయలక్ష్మి రాజు, రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరభద్రీయ (వీరముష్టి) సంఘం కేంద్ర కమిటీ కార్యవర్గం నియామకం



**ప్రజా వినికిడి,(అంబర్ పేట్):** తెలంగాణ వీరభద్రీయ (వీరముష్టి) సంఘం కేంద్ర కమిటీ సర్వసభ్య సమావేశం ముసారాంబాగ్‌లో విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్ర సంఘం అధ్యక్షులు చెవ్వ కొండయ్య అధ్యక్షత వహించగా జాతీయ సంఘం అధ్యక్షులు కాటపల్లి రాజేశ్వర్ రావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర సంఘం పూర్తి కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా,స్థానిక సంఘాల ప్రతినిధులతో కూడిన జాబితా కేంద్ర కమిటీకి పంపగా ఆ జాబితా నుండి పూర్తి కమిటీ నియామకం జరిగింది. నూతనంగా నియమించిన కేంద్ర కమిటీ సభ్యులు :

అధ్యక్షునిగా చెవ్వ కొండయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ గా మిట్టపల్లి పోచయ్య,కే. బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా చెవ్వ శ్రీనివాస్, కోశాధికారి కాటపల్లి రవికుమార్ లు ఎన్నికయ్యారు. కాగా ఉపాధ్యక్షులుగా 15మంది కాటపల్లి ఎల్లయ్య, కడెం నర్సింగ్ రావు,సిహెచ్ కిషన్, బొబ్బిలి వీరస్వామి, మిట్టపల్లి జగ్గయ్య, పగల నాగేంద్రం, మిట్టపల్లి కొండపోచయ్య, కాటపల్లి వీరస్వామి, ఆగుళ్ల శ్రీశైలం,సిహెచ్ చిన్న అంతయ్య, మిట్టపల్లి పెద్ద వీరస్వామి,కడం టిల్లు,రావుల సోమయ్య,మిట్టపల్లి కుమార్, కార్యదర్శులుగా కడం జంగయ్య, ఆవుల శంకర్,గట్టు నరసింహ, సహ కార్యదర్శులుగా 20మంది కాటేపల్లి రాంకుమార్,కడం రాజు,కడం సంజీవ, పొన్నాల సురేష్, సిహెచ్ కొండయ్య, కాటేపల్లి మహేందర్, పొన్నాల పవన్ కుమార్,మిట్టపల్లి వీరేష్ బాబు,కడం శ్రీను,మిట్టపల్లి సదానంద్, సారంగి భీమేష్, కడారి వీరయ్య,అగుల్ల పెద్ద రమేష్,గట్టు శ్రీను, మిట్టపల్లి యాదగిరి, కడం గురువయ్య, సిహెచ్ వెంకటేష్ (బిఎస్), కార్యానివాహక కార్యదర్శులుగా 16 మంది కడం శ్రీనివాస్, కడం ఎలేషా,కాటేపల్లి మల్లికార్జున్,పొన్నాల నర్సింగరావు,సిహెచ్ శ్యామ్ రావు,సిహెచ్ జగదీష్,సిహెచ్ విజయ్ కుమార్, పొన్నాల భీ భీమ్ రావు,సారంగి శ్రీను, మట్లారీ అఖిల్,కడెం మధు,మల్యాల అంజయ్య,బొబ్బిలి బాలయ్య,మిట్టపల్లి రమేష్,అధికార ప్రతినిధులుగా కాటపల్లి అశోక్ కుమార్,కడం బాలు మహేందర్ లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం మాజి అధ్యక్షులు కాటపల్లి వీరాస్వామి, కార్యనిర్వాహక అధ్యక్షులు మిట్టపల్లి పోచయ్య, కె. బిక్షపతి, ప్రధాన కార్యదర్శి చెవ్వ శ్రీనివాస్,కోశాధికారి కాటపల్లి రవికుమార్, జాతీయ సంఘం కోశాధికారి కాటపల్లి గండిస్వామి,వివిసీ వీరబద్రియ వీరముష్టి ట్రస్ట్ చైర్మన్ చెవ్వ విజయ్ చందర్, ప్రధాన కార్యదర్శి కాటపల్లి ఎల్లేష్, కోశాధికారి కడెం జానీ, అనుబంధ సంఘాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,కేంద్ర కమిటీ సభ్యులు,ట్రస్ట్ కమిటీ,ఎడ్యుకేషన్ కమిటీ,జాతీయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం

**జిల్లా అధ్యక్షులు గా అన్నెపు ప్రభు ముదిరాజ్..**



**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జులై 07,** రాజేంద్రనగర్ ఏఆర్ దేవరాజ్ భవన్ లో జరిగిన ఏఐటీయూసీ సమావేశంలో శంషాబాద్ కు చెందిన అన్నెపు ప్రభు ముదిరాజ్ ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నోకోబడ్డారు. ఈ కార్యక్రమంలో బి ఓ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పళ్ళ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ గౌడ్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పనుగంటి పర్వతాలు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన..

### నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..



ప్రజావినికిడి,(నాగోల్):తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఎన్ రామచంద్ర రావు కు శుభాకాంక్షలు తెలియజేసిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ వారితో పాటు నాగోల్ డివిజన్ బిజెపి కార్యకర్తలు నాయకులు సిద్దాల ఐలయ్య,పంగ శ్యామ్, సంజీవ రెడ్డి,మల్లేష్, మైనం రాజేష్. నరేందర్,పద్మ రెడ్డి,సరస్వతి,నూకల పద్మ రెడ్డి శ్రీనివాస్,గోపాల్ శర్మ,శివ, రాంబాబు,సంతోష్, బీజేవైఎం అధ్యక్షులు కన్నా యాదవ్ మరియు బిజెపి కార్యకర్తలు నాయకులు మహిళ నాయకులు కలిసి వారికి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.

## దేవా ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించిన చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలె యాదయ్య..



**ప్రజావినికిడి,(శంకర్ పల్లి):జులై 7,**శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా దేవా ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరయ్యారు. నూతన ఫుడ్ కోర్ట్ ను ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, కస్టమర్లకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని నిర్వాహకులకు తెలియ జేశారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.అదేవిధంగా దేవా ఫుడ్ కోర్ట్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంచారజాతి మహిళా సంక్షేమ సంఘం సభ్యులు కలెక్టర్ కు వినతి..



**ప్రజావినికిడి,(నిజామాబాద్):** మంగళవారం రోజు తెలంగాణ సంచారజాతి మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కోట అనిత ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కు కలవడం జరిగినది నిజామాబాద్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పి నరసయ్య సహకారంతో అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ ని కలిసి నిజామాబాద్ జిల్లాలలో నివసిస్తున్న పోచమ్మల వాళ్లు మరియు పెద్దమ్మల వాళ్లు ప్రజల సమస్యల పరిష్కారాల కొరకు వినతి పత్రం కలెక్టర్ కు పెద్దమ్మల ప్రజల తోటి సమర్పించడం జరిగినది ప్రధానంగా ఇందిరమ్మ ఇల్లు లోన్స్ మరియు డబల్ బెడ్ రూమ్స్ అదేవిధంగా ఉచిత రుణం వెంటనే మంజూరు చేసి పెద్దమ్మలవాండ్లు పోచమ్మలవాండ్ల ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని వినతి పత్రం బిసిడి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కు అడిషనల్ కలెక్టర్ గారికి సమర్పించడం జరిగినది కలెక్టర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా పోచమ్మల వాళ్ళ ప్రజలకు ఇళ్లలోనూ సాంక్షన్ చేస్తానని పోచమ్మ ప్రజలకు మాట ఇచ్చారు అలాగే వెల్ఫేర్ ఆఫీసర్ పి నరసయ్య నందిపేట్ మండలంలోని కూలిపురంలో పోచమ్మల వాళ్ళ సమావేశానికి హాజరవుతానని ప్రజల సమస్యల గురించి ప్రభుత్వం తరఫున సంక్షేమ పథకాలు అందే విధంగా తనవంతుగా కృషి చేస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నిజామాబాద్ జిల్లా నాయకుడు రావుల మారెన్న కోట నరసింహ జీవనమైన గంగాధర్ దేవనమైన స్థాయిలో ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గర్భిణికి ఆర్మీ డాక్టర్ డెలివరీ

## రైల్వే ప్లాట్‌ఫామ్‌పైనే డెలివరీ పూర్తి -డాక్టర్‌ను అభినందిస్తూ పలువురు ప్రశంసలు

**లక్నో,జులై7 ప్రజావినికిడి :** ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీలో మనసుకు హత్తుకునే సంఘటన ఒకటి చోటు చేసుకుంది. రైల్వే స్టేషన్‌లో నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి ఓ ఆర్మీ డాక్టర్ డెలివరీ చేశాడు. అది కూడా హెయిర్ క్లిప్, కత్తి ఉపయోగించి ఆమెకు డెలివరీ చేశాడు. సదరు మహిళ పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఓ గర్భిణి శనివారం పన్వేల్ – గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో బరబంకీకి వెళుతోంది. రైలు ఝాన్సీ రైల్వే స్టేషన్‌కు సమీపిస్తున్న సమయంలో ఆమెకు నొప్పులు మొదలయ్యాయి.

ఈ విషయం రైల్వే అధికారుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలోనే ఓ లేడీ చెకింగ్ స్టాఫ్, ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలా గర్భిణికి సాయం చేయడానికి రంగంలోకి దిగారు. వీరితో పాటు మరికొంతమంది కూడా సాయం చేయడానికి ముందుకు వచ్చారు. గర్భిణిని ఝాన్సీ రైల్వే స్టేషన్‌లో కిందకు దింపారు. ఆలస్యం చేస్తే ఇబ్బంది అవుతుందని భావించిన డాక్టర్.. గర్భిణికి ప్లాట్ ఫామ్‌పైనే కాన్పు చేయటం మొదలెట్టాడు. ఓ హెయిర్ క్లిప్, కత్తి సాయంతో విజయవంతంగా ఆమెకు ఆపరేషన్ పూర్తి చేశాడు. దీంతో ఆ గర్భిణి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ ఫొటోలపై స్పందిస్తున్న నెటిజన్లు.. గర్భిణికి కాన్పు చేసిన ఆర్మీ డాక్టర్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక, రోహిత్ బచ్‌వాలా మీడియాతో మాట్లాడుతూ.. 'సరైన వైద్య పరికరాలు లేకపోవటంతో.. అందుబాటులో ఉన్న



వాటితోటే డెలివరీ చేయాల్సి వచ్చింది. హెయిర్ క్లిప్, కత్తి సాయంతో డెలివరీ పూర్తయిందని చెప్పుకొచ్చాడు. అనంతరం తల్లీబిడ్డను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. హైదరాబాదీ అయిన ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలాను ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మెచ్చుకున్నారు. రోహిత్ బచ్‌వాలా వృత్తికి సంబంధించి సమయస్ఫూర్తిని ప్రదర్శించారని, విధి నిర్వహణపట్ల తనకున్న నిస్వార్థమైన నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు. రోహిత్ బచ్‌వాలా ఈ నెల 5న ఝాన్సీలోని మిలిటరీ ఆస్పత్రిలో విధులు ముగించుకుని తన స్వస్థలం హైదరాబాద్‌కు వచ్చేందుకు ఝాన్సీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ



హైదరాబాద్‌కు వెళ్లే రైలు కోసం వేచి ఉండగా.. ఓ మహిళ పురిటి నొప్పులు భరించలేక అల్లాడుతుండటాన్ని గమనించి డెలివరీ చేశారు. ఎలాంటి పరికరాలు లేకున్నా కేవలం హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో డెలివరీ చేసి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు. దాంతో వైద్యుడిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. తర్వాత తన రైలు రావడంతో డాక్టర్ రోహిత్ బచ్‌వాలా హైదరాబాద్‌కు బయలుదేరాడు. సమయానికి స్పందించి తల్లీబిడ్డల ప్రాణాలు నిలబెట్టిన ఆర్మీ డాక్టర్‌పై రైల్వే సిబ్బంది, ప్రయాణికులు ప్రశంసలు కురిపించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా తాజాగా ఆయనను మెచ్చుకున్నారు.

# వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 సీట్లు..

## వనమహోత్సవంలో సీఎం కీలక వ్యాఖ్యలు.

### విశ్వవిద్యాలయంలో 'వన మహోత్సవం. కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..





ప్రజావినికిడి,(రాజేంద్రనగర్):వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు 60 సీట్లు ఇచ్చే బాధ్యత తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ భరోసా ఇచ్చారు.సోమవారం ఉదయం రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని యూనివర్సిటీ ప్రాంగణంలో రుద్రాక్ష మొక్కను నాటి వనమహోత్సవం-2025 ను ప్రారంభించారు.యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించారు.ఈ సందర్బంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ,వనమే మనం,మనమే వనం అని పెద్దలు చెప్పారని,ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అన్నారు.ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని,లక్ష్యాన్ని పూర్తి చేయుటకు ప్రజాప్రతినిధులు,విద్యార్థులు,అందరు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములై ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని దేశ ప్రధాని పిలుపునిచ్చారని,ప్రధాని పిలుపును సాదరంగా ఆహ్వానిస్తూ ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో రెండు మొక్కలు నాటలని పిలుపునిచ్చారు.అమ్మలు కూడా పిల్లల పేరుతో మొక్కను నాటాలని,ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటాలని,మీ పిల్లల్లాగే నాటిన మొక్కలను సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందని అన్నారు.మహిళలను



ప్రోత్సహిస్తూ మా ప్రభుత్వం ముందుకు వెళు తోందని,సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించామని,ఆర్టీసీలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండ,ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలా ప్రోత్సహించి వారిని బస్సులకు యజమానులను చేశామని తెలిపారు.హైటెక్ సిటీలో విప్రో,మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించామని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని,పట్టణ ప్రాంతాల్లో మహిళలు కూడాను మహిళా సంఘాల్లో చేరేలా కృషి చేయాలన్నారు.ఈ ఏడాది మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల రుణాలు అందించామని తెలిపారు.అన్ని రంగాల్లో ఆడబిడ్డలను ముందు భాగాన నిలపాలని ప్రయత్నిస్తున్నామని,ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ,వృక్షో రక్షిత రక్షితః చెట్లను పెంచడం ద్వారా మనల్ని మనం రక్షించుకోవడం జరుగుతుందని,జీవవైవిధ్యాన్ని కాపాడుకోగలుగుతామని అన్నారు.చెట్లను పెంచడం ద్వారా వర్షాలు సకాలంలో కూరుస్తాయని,వంద శాతం మొక్కలు నాటేందుకు కృషి చేయాలని,భౌగోళిక పరిస్థితి మెరుగుపడే విధంగా రాష్ట్రమంతా విరివిగా వనాలు పెంచాలని,అందుకు అందరూ భాగస్వాములు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్,కాలే యాదయ్య,ఎమ్మెల్సీలు,కార్పొరేషన్ చైర్మన్లు,జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్,కమిషనర్ కర్ణన్,జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్,ఉన్నతాధికారులు.తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో హైదరాబాదీల సజీవదహనం

**హైదరాబాద్ జులై7 ప్రజావినికిడి :**

సెలవులను సరదాగా ఎంజాయ్ చేద్దాం అనుకున్న ఆ కుటుంబాన్ని మృత్యువు ముద్దాడింది. సెలవులకు వెళ్లి సజీవదహనం అయిన షాకింగ్ ఘటన అమెరికాలో చోటు చేసుకుంది. అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. హైదరాబాద్ కు చెందిన ఓ కుటుంబం ఈ ప్రమాదంలో సజీవ దహనమైంది. ఈ ఘటన పెను విషాదం నింపింది. ఘటనకు సంబంధించిన షాకింగ్ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరలయ్యాయి. అమెరికాలో హైదరాబాద్ కు చెందిన ఓ కుటుంబం సజీవ దహనం అయింది.సెలవుల కోసం డలాస్‌కు వెళ్లిన ఆ కుటుంబం కానరాని లోకాలకు వెళ్లిపోయింది. ఈ ఘోర రోడ్డు రోడ్డు ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే సెలవుల్లో గడిపేందుకు హైదరాబాద్ నుంచి శ్రీవెంకట్, తేజస్వినీ దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి డలాస్ వెళ్లింది. అట్లాంటలోని బంధువుల ఇంటికి కారులో శ్రీవెంకట్ కుటుంబంతో కలిసి వెళ్లాడు. అట్లాంటా నుంచి డాలస్‌కు తిరిగి వస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం సంభవించింది. గ్రీన్‌కౌంటీ వద్ద రాంగ్‌రూట్‌లో వచ్చి కారును మినీ ట్రక్కు ఢీకొట్టింది. ట్రక్కు ఢీకొట్టడంతో కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. శ్రీవెంకట్, తేజస్వినీ దంపతులతో పాటు ఇద్దరు పిల్లలు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. అప్పటికే కారు మొత్తం బూడిద కావడంతో ఎముకలను ఫోరెన్సిక్‌కు పంపారు.మృతులు హైదరాబాద్‌కు చెందిన శ్రీవెంకట్, తేజస్వినీ దంపతులు, వారి ఇద్దరు పిల్లలుగా పోలీసులు గుర్తించారు. వారి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. డిఎన్ఎ శాంపిల్స్ తీసుకుని మృతదేహాలను బంధువులకు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దుర్ఘటన గురించి తెలిసి శ్రీవెంకట్ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కాగా, హైదరాబాద్‌ని సుచిత్రలో శ్రీవెంకట్ కుటుంబం నివాసముంటోంది.



# మామిడి రైతులకు ప్రభుత్వం అండ

## కొనుగోళ్లు చేసేలా పలు కంపెనీలకు ఆదేశం



అమరావతి,**జులై7 ప్రజావినికిడి :**
మామిడి కొనుగోలుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రైతులకు నష్టం జరక్కుండా కొనుగోళ్లకు చర్లు చేపట్టింది. ఇందులో భాగంగా మామిడి కొనుగోళ్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిరోజూ సమీక్షిస్తున్నారు. ఇందుకోసం మూడు జిల్లాల కలెక్టరేట్లలో కమాండ్ కంట్రోల్ సెంటర్లను ముఖ్యమంత్రి ఏర్పాటు- చేశారు. 50వేల మందికి పైగా రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకున్నారు. రైతుల నుంచి పర్లే, ఆగ్రో, కోకోకోలా, పెప్సీ వంటి సంస్థలు.. మామిడి కొనుగోలు చేసేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మామిడి రైతులను ఆదుకునేందుకు రూ.130 కోట్లు విడుదల చేయాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలు మామిడి రైతుల విషయంలో సత్ఫలితాలను ఇస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాలతో కేజీ రూ.12 చెల్లించి కొనుగోళ్లు చేస్తున్నారు. ఇప్పటి వరకూ చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో 3,08,261 మెట్రిక్ టన్నుల మేర మామిడిని ట్రేడర్లు, ప్రాసెసింగ్ యూనిట్ల వారు కొనుగోలు చేశారు. మొత్తంగా ఈ సీజన్‌లో 3,75,000 మెట్రిక్ టన్నుల మేర మామిడి ఉత్పత్తి అవుతుందని అంచనా వేశారు. చిత్తూరు జిల్లాలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాలో 45 వేల మెట్రిక్ టన్నులు, అన్నమయ్య జిల్లాలో 16,400 మెట్రిక్ టన్నుల మేర మామిడి కొనుగోళ్లు చేశారు. ర్యాంపులు , మండీల ద్వారా మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు విక్రయాలు జరిగాయి. మొత్తం 50,922 మంది రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు అయ్యాయి. మామిడి రైతులకు అండగా ఉన్నామని మంత్రిఅచ్చన్నాయుడు అన్నారు. రైతులకు గత ప్రభుత్వం సరిగా ఆదుకోలేదన్నారు. కానీ తమ ప్రభుత్వంమామిడిన మద్దతు ఇచ్చి కొనుగోలు చేస్తోందని అన్నారు.

# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి

**: సీఎం చంద్రబాబు**

**రియల్ టైమ్ గవర్నెన్స్ పై సీఎం చంద్రబాబు సమీక్ష**

**క్రైమ్ హాట్ స్పాట్స్‌పై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా**

**ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ**

**పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు**



అమరావతి,**జులై7 ప్రజావినికిడి :**
టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. సోమవారం నాడు ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు.
రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి.. దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని.. పోలీసులకు సహకరించని వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.
ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం.. దర్యాప్తు నిమిత్తం.. షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ**

వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని.. ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్థంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు ఫీజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలని అన్నారు.
రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత లాంటి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయొచ్చన్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్థ్యంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు.

# ప్రతిపక్షంలో ఉన్నా జగన్ వైఖరి మారలేదు

**మీ తండ్రి హయాంలోనే భయపడలేదు..**

**మీ రప్పా రప్పాకు భయపడతామా?: మంత్రి నారా లోకేశ్**

**అధికారం పోయినా ఇంకా హెలికాప్టర్‌లోనే తిరుగుతున్నారని విమర్శ**

**బ్లేడ్, గంజాయి బ్యాచ్‌లను వైసీపీ ప్రోత్సహించిందని వ్యాఖ్య**

**నెల్లూరులో టీడీపీ నేతలతో మంత్రి సమన్వయ సమావేశం**



**నెల్లూరు జులై7 ప్రజావినికిడి :**
“మీ తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా పార్టీకి చెందిన 164 మంది కార్యకర్తలను పొట్టనబెట్టుకున్నారు. ఆనాడే మేము భయపడలేదు. ఇప్పుడు అధికారం కోల్పోయిన మీ బెదిరింపులకు భయపడతామా?” అంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షంలోకి వచ్చినా జగన్ వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని, ఆయన పర్యటనలంటేనే ప్రజల ప్రాణాలు తీయడమని ఘాటుగా విమర్శించారు. నెల్లూరులోని అనిల్ గార్డెన్స్‌లో టీడీపీ పట్టణ నియోజకవర్గ కార్యకర్తలు, నేతలతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. “మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా మనుషుల్ని చంపుకుంటూ వెళుతున్నారు, పల్నాడు జిల్లా పర్యటనలో ఒకరిని పరామర్శించడానికి వెళ్లి ముగ్గురిని చంపారు. ఒకరిని కారు కింద పడేసి చంపారు. రెండో వ్యక్తి ఊపిరాడక చనిపోయారు. మూడో వ్యక్తి అంబులెన్స్ లో ఇరుక్కుపోయారు. జనసమీకరణ మనం చేయలేక కాదు.. మనవల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదు. కార్యకర్త కారు కిందపడితే కనీసం దిగి చూడలేదు. కార్యకర్తను రోడ్డున పక్కన పడేసి వెళ్లిపోయారు. దిగి చూసి ఆసుపత్రికి పంపించి ఉంటే బతికేవాడు. బాధిత కుటుంబం తల్లిని తీసుకువచ్చి కనీసం కూర్చోపెట్టలేదు. గ్లాస్ మంచినీరు అయినా ఇచ్చారా? సొంత కార్యకర్త చనిపోతే నిల్చొని రెండు భుజాలు తట్టి వెళ్లిపోయారు.
వైసీపీ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బ్లేడ్ బ్యాచ్ ను, గంజాయి బ్యాచ్ ను ప్రోత్సహిస్తున్నారు. మీ తండ్రి హయాంలోనే 164 మంది కార్యకర్తలను చంపారు. అప్పుడే భయపడలేదు, మీ రప్పా, రప్పాకు భయపడతామా? ప్రతిపక్షంలో ఉండగా బాబు గారి ఇంటి గేటుకు తాళ్లు కట్టారు. వీరు మాట్లాడతున్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా తిరిగే హక్కు ఉంది. తిరగమంటే మనుషులను చంపుతున్నారు. నిబంధనలు పాటించమంటే ఎదురుదాడి చేస్తున్నారు. చిన్నసందులో వెళ్తా, మరో ముగ్గురుని చంపుతా అంటున్నారు.
ఈ కార్యక్రమంలో మంత్రి పి.నారాయణ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ఛైర్మన్ కేపీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

**భిక్షాటన చేసే చిన్నారులకు మంత్రి లోకేశ్ అండ...**

**ఆ ఇద్దరికీ వీఆర్ స్కూల్‌లో అడ్మిషన్**

వీధుల్లో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న ఇద్దరు నిరుపేద చిన్నారుల జీవితాల్లో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కొత్త వెలుగులు నింపారు. చదువుకోవాలన్న వారి ఆకాంక్షను నెరవేరుస్తూ, వారికి నెల్లూరులోని ప్రతిష్టాత్మక వీఆర్ హైస్కూల్‌లో అడ్మిషన్ కల్పించి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే, సోమవారం నెల్లూరులోని వీఆర్ హైస్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా, గత శనివారం తమను పాఠశాలలో చేర్పించాలని కమిషనర్‌ను కోరిన సీహెచ్ పెంచలయ్య, వి.వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారుల విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్, ఆ చిన్నారులిద్దరికీ అదే పాఠశాలలో అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయించారు. వారి అడ్మిషన్ ఫారాలను స్వయంగా పాఠశాల ఏవీఓ వెంకటరమణకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, “ఈ చిన్నారుల విద్యాభ్యాసానికి పూర్తిగా అండగా ఉంటాను. వారు కష్టపడి చదువుకుని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలి” అని ఆకాంక్షించారు. వారికి ఆల్ ది బెస్ట్ చెప్పినట్టు ఆయన తన సోషల్ మీడియా ఖాతా ద్వారా వెల్లడించారు. మంత్రి చూపిన చొరవతో ఆ చిన్నారుల జీవితం కొత్త మలుపు తిరిగినట్లయింది.

# ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తి

## మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి



అనంతపురం,**జులై7 ప్రజావినికిడి :**
ఏపీలో ఎక్కడా లేని విధంగా ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తి చేశామని మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. సోమవారం ఉరవకొండలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. ఉరవకొండ నియోజకవర్గంలో తాగునీటి సమస్యని శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. ఉరవకొండ పట్టణానికి తాగునీరు అందించేందుకు జనవరి ఒకటోవ తేదీన తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభించామని మంత్రి పయ్యావుల కేశవ్ గుర్తుచేశారు. పనులు పూర్తి చేసి ప్రాజెక్ట్‌ని నేడు ప్రారంభించామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. రూ.22కోట్లతో కేవలం ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తిచేశామని తెలిపారు. ఆరోజే తాను చెప్పానని.. తనను గెలిపించిన ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని అన్నారు. ఈ రోజు ఏన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించానని చెప్పుకొచ్చారు. వైసీపీ నేత వై. విశ్వేశ్వర్ రెడ్డి ఒక అసమర్థుడని చెప్పడానికి ఇదే నిదర్శనమని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.

------------

# అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ఆమోదం

## ఉత్తర్వులు జారీచేసిన ఏపి ప్రభుత్వం



అమరావతి,**జులై7 ప్రజావినికిడి : ):**అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ఆమోదిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 30వ తేదీన విజయవాడలో జరిగిన ’అమరావతి క్వాంటమ్ వ్యాలీ వర్క్‌షాప్ నిర్వహించినట్టు- ఉత్తర్వుల్లో పేర్కొంది ఏపీ ప్రభుత్వం. ఈ వర్క్‌షాప్ ద్వారా ప్రభుత్వ, పరిశ్రమ, విద్యా సంస్థలు, స్టార్టప్‌లు కలిసి కొత్త -టె-క్నాలజీని సమన్వయంతో పనిచేసే దిశగా చర్చలు తీసుకోవాలని తెలిపింది ప్రభుత్వం. అమరావతిని గ్లోబల్ క్వాంటమ్ టెక్నాలజీ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్షయంతో అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ను జూన్ 30 ప్రకటించింది ప్రభుత్వం. ఈ డిక్లరేషన్‌పై సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ద్వారా క్వాంటం పరిశోధన, ఆవిష్కరణ, ప్రతిభ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇవ్వనునట్టు- తెలిపింది ప్రభుత్వం.. దేశంలోపే అతి పెద్ద క్వాంటమ్ వ్యాలీ బెడ్‌గా క్వూ చిప్ ఇన్ ను వచ్చే 12 నెలల్లో అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్టు- ఉత్తర్వుల్లో తెలిపింది. 2035 నాటికి ప్రపంచ క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధి లక్ష్యంగా పేర్కొంటూ ఉత్తర్వులు ఇచ్చింది. 2026లో ప్రారంభం అయ్యే అమరావతి క్వాంటమ్ అకాడమీ ద్వారా శిక్షణ , ఫెలోషిప్ లు అందజేయాలని నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం..

# చంద్రబాబు, పవన్ సమాధానం చెప్పాలి

## వైఎస్సార్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల ఆందోళనకు షర్మిల మద్దతు




అమరావతి,**జులై7 ప్రజావినికిడి :**
వైఎస్సార్ కడప జిల్లాలోని ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, దీనికి గత వైసీపీ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని... దీనికి సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమాధానం చెప్పాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. వర్సిటీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఆమె సోమవారం మద్దతు తెలిపి, వారి సమస్యలపై తీవ్రంగా స్పందించారు. కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీవోఏ) నుంచి తప్పనిసరి అనుమతులు లేకుండా 2020లో విద్యార్థులను ఎలా చేర్చుకున్నారని ఆమె యూనివర్సిటీ యాజమాన్యాన్ని నిలదీశారు. “ఒక్కో విద్యార్థి సుమారు రూ.15 లక్షలు ఖర్చుపెట్టి ఐదేళ్ల కోర్సు పూర్తి చేయబోతున్నారు. ఈ సమయంలో వారి సర్టిఫికెట్లకు విలువ ఉంటుందో లేదో తెలియని పరిస్థితి నెలకొనడం అత్యంత బాధాకరం” అని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు మాజీ ముఖ్యమంత్రి జగన్, స్థానిక ఎంపీ అవినాశ్ రెడ్డి నిర్లక్ష్యమే కారణమని ఆమె ఆరోపించారు. “అధికారంలో ఉన్నప్పుడు సీఓఏ అనుమతుల కోసం వారెందుకు ప్రయత్నించలేదు? ఢిల్లీలోనే ఉండే సీఓఏతో ఎంపీ అవినాశ్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదు?” అని ఆమె ప్రశ్నించారు. అదే సమయంలో, గత ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దాల్సిన బాధ్యత ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై ఉందని షర్మిల స్పష్టం చేశారు. “కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది. అయినా ఈ చిన్న విషయాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదు? విద్యార్థుల సర్టిఫికెట్లకు విలువ లేకపోతే వారి భవిష్యత్తు ఏమిటి? అని నిలదీశారు. విద్యార్థుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆమె తెలిపారు.ం

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ట్రైన్ నుంచి దూకి చనిపోవాలనుకున్నా

## : మృణాల్ ఠాకూర్



'సీతారామం' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన నటి మృణాల్ ఠాకూర్, తన కెరీర్ తొలినాళ్లలో ఎదుర్కొన్న తీవ్రమైన కష్టాల గురించి సంచలన విషయాలు వెల్లడించారు. ఒకప్పుడు అవకాశాలు లేక తీవ్రమైన డిప్రెషన్‌తో బాధపడ్డానని, ఆ సమయంలో ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు కూడా వచ్చాయని ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.సినీ రంగంలోకి అడుగుపెట్టిన కొత్తలో అవకాశాల కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డానని మృణాల్ గుర్తుచేసుకున్నారు. ఆ ఒత్తిడి తట్టుకోలేక ఒకానొక దశలో లోకల్ ట్రైన్ నుంచి దూకి ప్రాణాలు తీసుకోవాలని కూడా అనుకున్నట్లు ఆమె చెప్పుకొచ్చారు. "అలాంటి తీవ్రమైన ఆలోచన వచ్చినప్పుడు ఒక్కసారిగా నా తల్లిదండ్రుల ముఖాలు గుర్తొచ్చాయి. వారిని తలుచుకుని ఆ నిర్ణయాన్ని విరమించుకున్నాను" అని మృణాల్ భావోద్వేగంగా తెలిపారు.

కెరీర్‌ను టీవీ సీరియల్స్‌తో ప్రారంభించిన మృణాల్ ఠాకూర్, 'కుంకుమ భాగ్య'తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత హిందీలో 'సూపర్ 30', 'జెర్సీ' వంటి చిత్రాలతో నటిగా నిరూపించుకున్నారు. అయితే, 'సీతారామం' సినిమా ఆమె కెరీర్‌ను పూర్తిగా మార్చేసింది. ఈ సినిమాతో ఆమె తెలుగులో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ప్రస్తుతం ఆమె చేతిలో తెలుగు, హిందీ భాషల్లో కలిపి అరడజనుకు పైగా ప్రాజెక్టులు ఉన్నాయి. తెలుగులో అడివి శేష్ హీరోగా నటిస్తున్న 'డెకాయిట్' చిత్రంలో ఆమె కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది.ఒకప్పుడు తీవ్రమైన మానసిక వేదన అనుభవించిన మృణాల్, ఇప్పుడు వరుస విజయాలతో స్టార్‌గా రాణించడం ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తోందని ఆమె అభిమానులు అంటున్నారు.

# మళ్లీ బుల్లితెరపై మెరవబోతున్న స్మృతిఇరానీ

కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నాయకురాలు స్మృతి ఇరానీ మళ్లీ కెమెరా ముందుకు రానున్నారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా టీవీ ప్రేక్షకులను ఉర్రూతలూగించిన 'క్యోంకి సాస్ భీ కభీ బహూ థీ' సీరియల్‌లో తన ఐకానిక్ పాత్ర 'తులసి'గా ఆమె పునరాగమనం చేస్తున్నారు. రాజకీయాల్లోకి ప్రవేశించక ముందు స్మృతి ఇరానీకి టీవీ నటిగా అపారమైన కీర్తిప్రతిష్ఠలు తెచ్చిపెట్టిన పాత్ర ఇదే కావడం విశేషం.ఈ సీరియల్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను తాజాగా విడుదల చేశారు. ఇందులో స్మృతి ఇరానీ మెరూన్ రంగు జరీ పట్టు చీరలో, నుదుటన పెద్ద సైజు ఎర్ర బొట్టు, మంగళసూత్రం, బంగారు ఆభరణాలతో అచ్చం పాత తులసి పాత్రను గుర్తుచేసేలా కనిపించారు. 2000 నుంచి 2008 వరకు ప్రసారమైన ఈ సీరియల్, ఏడేళ్ల పాటు అత్యధిక రేటింగ్స్‌తో నెంబర్ వన్ స్థానంలో నిలిచి రికార్డు సృష్టించింది. ఇప్పుడీ సీరియల్ పార్ట్-2 వస్తోంది.గతంలో 'వుయ్ ద వుమెన్' షోలో బరా? దత్, కరణ్ జోహార్‌తో మాట్లాడుతూ స్మృతి ఇరానీ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. వాస్తవానికి 2014లోనే ఈ సీరియల్‌లో నటించడానికి తాను ఒప్పందం చేసుకున్నానని, అయితే అదే సమయంలో పార్లమెంటుకు ఎన్నికై, కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని పీఎంవో నుంచి పిలుపు రావడంతో ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. "టీవీ, సినిమాల్లో నటించడం కన్నా దేశానికి సేవ చేయడం గొప్పది" అని దివంగత నటుడు రిషి కపూర్ తనకు సలహా ఇచ్చారని ఆమె ఆనాటి సంఘటనను గుర్తుచేసుకున్నారు. పదేళ్ల విరామం తర్వాత, ఇప్పుడు మళ్లీ అదే పాత్రతో ప్రేక్షకులను పలకరించేందుకు స్మృతి ఇరానీ సిద్ధమయ్యారు.





## 'కాంతార' ఫ్యాన్స్ గెట్ రెడీ..

# ప్రీక్వెల్ రిలీజ్

రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'కాంతార'. 2022లో వచ్చిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. అయితే ఈ సినిమాకు ప్రీక్వెల్ 'కాంతారా ఛాప్టర్ 1' (కాంతారకు పూర్వం జరిగిన కథ) రానుందని చాలా కాలం క్రింద ప్రకటించారు. కానీ, చిత్రానికి సంబంధించి ఇప్పటివరకూ ఎలాంటి అప్‌డేట్ రాలేదు. తాజాగా రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా కాంతార ఛాప్టర్ 1 సినిమా అప్‌డేట్‌ని ఇచ్చారు. ఈ సినిమాకు సంబంధించిన కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు. పోస్టర్‌లో యోధుడిగా రిషబ్ మనకి కనిపిస్తున్నారు.

"ఇతిహాసాలు పుట్టిన చోట గర్జనలు ప్రతిధ్వనిస్తాయి. 'కాంతార'తో లక్షలాది మందిని కదిలించిన కళాఖండానికి ఇది ప్రీక్వెల్. ఈ చిత్రం వెనుక ఉన్న శక్తికి పుట్టినరోజు శుభాకాంక్షలు. అక్టోబర్ 2న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. పురాణానికి నాంది. హృదయాలను కదిలించే కథకు తిరిగి స్వాగతం" అని పోస్టర్‌కి క్యాప్షన్ జత చేసింది. దీంతో ఈ సినిమా విడుదల వాయిదా పడుతుంది అనే వార్తలకు చెక్ పెట్టింది చిత్ర యూనిట్. రిషబ్ స్వయంగా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని హోంబలే ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. కదంబుల కాలంలో జరిగే కథాంశంతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు

# స్వతంత్ర భావోద్వేగాల స్వరం.."వసిష్ఠ" ప్రీమియర్‌కు ప్రముఖుల హాజరుతో ఘనంగా ఆరంభం.!

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన "వసిష్ఠ" స్వతంత్ర చిత్ర ప్రీమియర్ షో భావోద్వేగాల సముద్రంగా మారింది. ప్రేక్షకుల హృదయాలను తాకిన ఈ ప్రత్యేక సినిమా ప్రదర్శనకు సినీ, రాజకీయ,సాంకేతిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై దర్శక నిర్మాతలపై అభినందనలు కురిపించారు.దర్శకుడు వెంకటేశ్ మాహంతి సారథ్యంలో రూపొందిన ఈ చిత్రం, సామాజిక భావనలు, వ్యక్తిగత తలంపులు, మానవ సంబంధాల మధ్య జరిగే అంతర్మథనాన్ని తెరపై అద్భుతంగా ఆవిష్కరించింది. వాస్తవానికి దగ్గరగా, హృదయానికి దగ్గరగా ఉండే ఈ కథనానికి ప్రేక్షకుల నుండి అప్రతిహత స్పందన లభించింది.

ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ప్రముఖ నిర్మాత డి.ఎస్.రావు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్,నటుడు జెమినీ సురేష్ హాజరయ్యారు. అలాగే రాజేష్ పుత్రా, 1%ూవీ శీ 1ూవీ% వ్యవస్థాపకుడు శ్రీధర్, దీక్షితా గ్రూప్ వ్యవస్థాపకుడు ఏ.నరసింహ,బలగం జగదీష్,బిగ్ బాస్ ఫేమ్ సంజన, దర్శకుడు అయ్యప్ప నాయుడు తదితరులు ఈ వేడుకకు మరింత గౌరవాన్ని




చేకూర్చారు.నటీనటుల ప్రదర్శనలు,ప్రత్యేకించి రాజేష్ టెంకా, శణ్ముఖి,కె ఎల్ ఎన్ సమ్మేటి గాంధీ లు పలువురి ప్రదర్శనలు ప్రేక్షకులను కదిలించాయి. మ్యూజిక్,ఎడిటింగ్, ఆర్ట్ డైరెక్షన్ సహా ప్రతి సాంకేతిక విభాగం ఈ చిత్రాన్ని స్థాయిలో నిలబెట్టింది.ఈ సందర్భంగా చిత్రానికి గేయ రచయిత, గాయకుడు, సంగీత దర్శకుడిగా పనిచేసిన జగదీశ్ దుగానా మాట్లాడుతూ, ౧ "ఇది ఒక్క సినిమా కాదు,ప్రతి భావోద్వేగానికి అద్దం.కమర్షియల్ ఆఫర్స్ లేకపోయినా, ఈ కథను చెప్పాలనే తపనతో ప్రతి ఒక్కరూజీవించారు.

చిత్ర నిర్మాతలు రాజేష్ టెంకా,కిల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, "ఇది పెద్ద బడ్జెట్ సినిమా కాదు. కానీ మనసుతో చేసిన సినిమా. ప్రతి ఒక్కరి కష్టమే ఈ రోజ ఇక్కడ ఫలితంగా నిలిచింది."

చివరగా,ప్రీమియర్ షో ముగిసే సమయానికి పలువురు ప్రముఖులు "వసిష్ఠ" చిత్రం ఫిలిం ఫెస్టివల్స్‌లో ప్రదర్శించేందుకు అనేక సూచనలు చేయడమేగాక, భవిష్యత్తులో దీని విలువ పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.

వసిష్ఠ.ఓ నిశ్శబ్ద స్వరం.కాని లోతైన గాథ.ఇది ఒక అభిప్రాయం కాదు,ఒక అనుభవం.

# నన్ను శాశ్వతంగా భరించలేరు



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ రెజీనా తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు దక్కించుకుంది. చెన్నైకి చెందిన ఈ ముద్దుగుమ్మ తెలుగుతో పాటు తమిళంలోనూ పలు చిత్రాల్లో నటించి ఆడియెన్స్‌లో స్పెషల్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంది.. టాలీవుడ్ ద్వితీయ శ్రేణి హీరోలతో నటించి మెప్పించింది. సోషల్ మీడియాలోనూ రెజీనా ఎంతో యాక్టివ్‌గా కనిపిస్తూ ఉంటుంది. ఇటీవల ఇంటర్వ్యూల్లోనూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేస్తున్నది.కాగా తాజాగా తనకు పెళ్లిపై ఉన్న అభిప్రాయాన్ని పంచుకుంది. తన విషయంలోనూ పెళ్లి సెట్ అవ్వదని చెబుతూ షాకింగ్ కామెంట్స్ చేసింది. "ఎలాంటి మగవారైనా నన్ను శాశ్వతంగా భరించలేరు. నేను లైఫ్ లాంగ్ కమిట్‌మెంట్స్ ఇవ్వాలని ఇప్పుడు అనుకోవడం లేదు. కానీ డేటింగ్ వరకు అయితే ఓకే' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ప్రస్తుతం రెజీనా తమిళంలో రెండు చిత్రాలు మూక్తి అమ్మన్ 2, ఫ్లాష్ బ్యాక్, హిందీలో సెక్షన్ 108 వంటి చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

# చిరంజీవి సినిమాలో నటిస్తున్నాను..

## కన్ఫామ్ చేసిన వెంకటేష్

సక్సెస్‌ఫుల్ దర్శకుడు అనిల్ రావిపూడితో మెగాస్టార్ చిరంజీవి సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 'మెగా 157' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. ఈ సినిమాలో చిరు.. తన అసలు పేరైన శివ శంకర్ వరప్రసాద్‌గా కనిపించనున్నారు. ఈ చిత్రంలో నయనతార హీరోయిన్. అయితే ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ నటిస్తున్నారని వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తను వెంకటేష్ కన్ఫామ్ చేశారు. అమెరికాలో జరుగుతున్న 'నాట్స్ 2025'లో వెంకీ మామ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన తన సినిమాలకు సంబంధించిన విశేషాలను పంచుకున్నారు.ప్రస్తుతం త్రివిక్రమ్‌తో ఓ సినిమా చేస్తున్నానని చెప్పిన వెంకటేష్.. చిరంజీవి సినిమాలో అతిథి పాత్రలో నటిస్తున్నానని వెల్లడించారు. ఈ చిత్రంలో తన పాత్ర చాలా ఫన్నీగా, నవ్వులు పూయించేలా ఉంటుందని అన్నారు. అలాగే మీనాతో కలిసి దృశ్యం 3 సినిమా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది అనిల్ రావిపూడితో కలిసి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో హిట్ కొట్టామని.. మళ్లీ మేమిద్దరం కలిసి రాబోతున్నట్లు స్పష్టం చేశారు. తన స్నేహితుడితో కలిసి మరో భారీ ప్రాజెక్టులో నటిస్తున్నానని, ఆయన తెలుగులో పెద్ద స్టార్ అని వెంకీ మామ తెలిపారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613